# అన్నదాతకు అండగా రైతు భరోసా


వేములవాడ అర్బన్ లో..


వేములవాడలో..


గన్నేరువరంలో..

**శెనార్తి మీడియా, వేములవాడ/ బెజ్జంకి/ గన్నేరువరం/ బేగంపేట:**

రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడాన్ని పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచుతూ కార్యకర్తలు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్ గౌడ్, పుల్కం రాజు, రాకేష్‌లు మాట్లాడుతూ... రాష్ట్రంలోని 80 వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. వానాకాలం సీజన్‌కు ముందు, పదిరోజులలోపే రైతులకు నిధులు జమ చేయడం ద్వారా ఇచ్చిన హామీని నెరవేర్చారని పేర్కొన్నారు. ఇతర సంక్షేమ పథకాల అమలులోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు వరుసలో ఉందని చెప్పారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ నేతృత్వంలో అనేక రంగాల్లో పురోగతి కనిపిస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వేములవాడ అర్బన్‌లో ..**

రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కావడాన్ని పురస్కరించుకొని వేములవాడ అర్బన్ మండలం నందికమాన్ వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టపాసులు పేల్చి స్వీట్లు పంచుతూ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుర్రం విద్యాసాగర్, కత్తి కనకయ్య, ఊరడి రాంరెడ్డి, అమ్ముల చంద్రయ్య,


బెజ్జంకి మండల కేంద్రంలో..

ఇటిక్యాల లింగయ్య, కురుమ రవి, ఎర్రం ఆగయ్య, ఎర్రం సత్తయ్య, ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్, షేర్ల మల్లేశం, ఇటిక్యాల రాజు, సిలువేని మల్లేశం, కదిరే రాజు, ముడికే నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిట్ల శ్రీనివాస్, బొమ్మ తిరుపతి, పెరుగు అశోక్, ముదాం శ్రీనివాస్, వంకాయల మహేశ్వర్ రావు, కాసర్ల అరుణ్, మంత్రి అంజయ్య, కూతురు అనిల్, ఎరుగొక్కుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకి మండల కేంద్రలో..**

రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ కావడాన్ని పురస్కరించుకొని మంగళవారం బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఘనంగా రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కార్యకర్తలు, రైతులు హర్షాతిరేకంగా సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ పులి సంతోష్, బండి పెల్లి రాజు, టెంపుల్ చైర్మన్ జెల్లా ప్రభాకర్, కర్రావుల సందీప్, శానకొండ శరత్, పర్ష సంతోష్, బోనాల మల్లేశం, మచ్చ రాజేశం, రోడ్డ మల్లేశం, ఎండి సాదిక్, జల్లా ఐలయ్య, బోనగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, రైతులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**గన్నేరువరం మండల కేంద్రంలో..**

రైతు భరోసా నిధులు జమ కావడాన్ని పురస్కరించుకొని గన్నేరువరం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, టపాసులు పేల్చి కార్యకర్తలు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని తెలిపారు. ఇది తెలంగాణ రైతాంగానికి గౌరవాన్ని తీసుకొచ్చే చరిత్రాత్మక కార్యమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జువ్వాడి మన్మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, దుడ్డు మల్లేశం, దేశరాజ్ అనిల్, నక్క దామోదర్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, బద్దం సంపత్ రెడ్డి, న్యాత జీవన్, రాపోలు నవీన్, దేశరాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.


బేగంపేట రైతు వేదికలో..

**బేగంపేట రైతు వేదికలో ..**

రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి నేరుగా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించిన కార్యక్రమాన్ని బేగంపేట రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నేత సోమా రాంరెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం ద్వారా రైతు భరోసా అందిస్తూ, రైతు కళ్ళల్లో ఆనందాన్ని నింపే దిశగా సీఎం తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి




*** వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**శెనార్తి మీడియా, వేములవాడ:**

యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. "నషా ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌ను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకులం, మైనారిటీ బాలుర గురుకుల విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు మత్తు పదార్థాల వైపు మొగ్గవద్దని, వారి కదలికలపై అధ్యాపకులు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. పాఠశాలలో డ్రగ్స్ లేదా గంజాయి వంటి వాటి ఆనవాళ్లు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాజాన్ని మత్తు పదార్థాల ముప్పు నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. “స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు, మాదక ద్రవ్యాలు వద్దు” అనే నినాదంతో ఆరోగ్యకర జీవనానికి అంకితమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులు, గురుకులాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో పేకాటరాయుళ్ల అరెస్టు

**చిగురుమామిడి :జూన్ 24**



చిగురు మామిడి మండలంలోని వివిధ గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు ఎవరు చేపట్టిన వారిపై పోలీసుల నిఘా ఉంటుందని ఎస్ఐ, ఎస్ శ్రీనివాస్ మంగళవారం హెచ్చరించారు. చిగురుమామిడి మండల పరిధిలోని నవాబుపేట గ్రామంలో జూదం ఆడుతున్నారని పక్క సమాచారంతో, ఎస్సై ఎస్, శ్రీనివాస్, తన సిబ్బందితోబయలుదేరి ,ఏనుగుల మోహన్ రెడ్డి ఇంటి దగ్గర పేకాడుతున్న కాంతాల చిన్నపాపిరెడ్డి, పెండ్యాల రాజిరెడ్డి, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శోభన్ రెడ్డి, కాంతాల రామ్ దివాకర్ రెడ్డి పట్టుకున్నారు. వీరి నుండి 11,400 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అన్ని గ్రామాల్లో నిఘా పెంచామని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎస్ శ్రీనివాస్ తెలిపారు



# సర్కారి బడుల్లో.. ఆటల సందడి



*** బడిబాట'కు అనూహ్య స్పందన**
*** పెరుగుతున్న అడ్మిషన్లు**

**శెనార్తి మీడియా, మహాదేవ్ పూర్:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అన్ని హంగులు సమకూరుతుండడంతో తల్లిదండ్రులు కూడా విద్యార్థును సర్కారు బడుల్లో చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో ఆటలాడుతూ సరదాగా గడుపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు తిరిగి ప్రారంభమైన తర్వాత, విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలకు హాజరవుతున్నారు. చాలా పాఠశాలల్లో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. విద్యార్థులు ఆటలు ఆడుతూ, స్నేహితులతో కలిసి సరదాగా గడుపుతూ పాఠశాల జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. ఉపాధ్యాయులు ఆటలు ఆడించడం, యోగా చేయించడం,పాటలు పాడించడం,వంటివి నేర్పిస్తు పాఠశాలకు హాజరయ్యేలా చూస్తున్నారు. తమదైన స్వేచ్ఛా ప్రపంచంలో రెక్కలొచ్చిన పక్షుల్లా విద్యార్థులను విహరించేలా ఉపాధ్యాయులు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యార్థులు తల్లిదండ్రులు భావిస్తున్నారు. పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించేలా, మనో వికాసానికి తోడ్పడేలా ఉపాధ్యాయులు ఆటలు ఆడించడం,యోగా చేయించడం, పాటలు పాడించడం వంటివి నేర్పిస్తున్నారు.




# వేములవాడ దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించండి

*** ముఖ్యమంత్రి రేవంత్ డ్డిని కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**శెనార్తి మీడియా, వేములవాడు:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వారు ముఖ్యమంత్రి గారిని కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరితో పాటు కలసి వినతి పత్రం అందజేశారు. ఆధునిక గోశాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామంలో 40 ఎకరాల స్థలం గుర్తించినట్టు ముఖ్యమంత్రి దృష్టికి విప్ తెచ్చారు. గోశాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, సరిపడ వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు.

# విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలి



*** గన్నేరువరం ఎఎస్సై లక్ష్మీనారాయణ**

**శెనార్తి మీడియా, గన్నేరువరం:**

గన్నేరువరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలపై ఎఎస్ఐ లక్ష్మీనారాయణ సందేశం ఇచ్చారు. డ్రగ్స్ వంటి చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతిని, జీవితాలు నాశనమవుతాయని తెలిపారు. యువత అశాంతికర దిశగా పోకుండా అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌పై పోస్టర్ ప్రదర్శనతో పాటు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎ. మానస ప్రథమ బహుమతి, పి. వైశాలి ద్వితీయ బహుమతి, బి. అక్షిత తృతీయ బహుమతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పీ. లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు కే. రామయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్

**శెనార్తి మీడియా, మంచిర్యాల**

హాజీపూర్ మండలంలోని తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను మంగళవారం కలెక్టర్ కుమార్ఆదీపక్ కస్మికంగా సందర్శించారు. రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై దృష్టి**

దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వివిధ ధృవపత్రాల కోసం అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.

**కస్తూరిబా బాలికల విద్యాలయ పరిశీలన**

కర్ణమామిడి గ్రామంలో కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, గదులు, హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు అందించాలని, నూతన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని సమకూర్చాలని ఆదేశించారు.

**పాఠశాలల మౌలిక సదుపాయాలు..**

ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యంపై పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.

**బడి మానిన విద్యార్థుల పునర్వసతి..**

బడి మానిన పిల్లలను గుర్తించి, వారి తల్లి దండ్రులకు విద్య అవసరాన్ని వివరించి పిల్లలను పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.






ఈ పర్యటనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**స్టాప్-డయేరియా కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి**

జిల్లాలో స్టాప్-డయేరియా కార్యక్రమాన్ని జూలై 31 వరకు పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ డయేరియా నివారణకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అతిసార వ్యాధి నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని పేర్కొన్నారు. ఆహారం తినే ముందు చేతులు శుభ్రపరచడం, పిల్లలకు తల్లి పాలను అందించడం వంటి ఆరోగ్య చర్యలను ప్రజల్లో పెంపొందించాలని సూచించారు. అనారోగ్య లక్షణాలు కన్పించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు.అతిసార వ్యాధి నిర్మూలన కోసం ఓ.ఆర్.ఎస్., జింక్ కార్నర్లు ఏర్పాటు చేయడం, 5 సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం వంటి చర్యలను విస్తృత స్థాయిలో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**జపాన్ సకురా సైన్స్ కార్యక్రమంలో ప్రతిభా విజయగాథ**

జపాన్ సకురా అంతర్జాతీయ సైన్స్ కార్యక్రమంలో జిల్లా విద్యార్థిని శ్రీవల్లి ప్రతిభను జిల్లా కలెక్టర్ అభినందించారు. మంగళవారం నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయ భవనంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీవల్లిని అభినందించారు.జాతీయ స్థాయి ఇన్స్పైర్ పోటీలలో మెరుగైన ప్రదర్శనతో రాష్ట్రపతి అభినందనలు పొందిన శ్రీవల్లి, జపాన్ సకురా కార్యక్రమంలో పాల్గొని యూనివర్సిటీలు, అంతరిక్ష కేంద్రాలు, పాఠశాలలు, మ్యూజియంలను సందర్శించి విజ్ఞానాన్ని విస్తరించుకుందన్నారు. ఆధునిక సాంకేతిక జ్ఞానాన్ని ఉపయోగించి భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా "ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్"కు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఇన్స్పైర్ అవార్డ్స్ కార్యక్రమం విద్యార్థుల మేధస్సు పదును పెట్టేందుకు, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించి సమాజ సమస్యల పరిష్కార మార్గాలు అన్వేషించేందుకు ఉపయోగపడుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థుల నుంచి నామినేషన్లు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, సైన్స్ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను వేగవంతం చేయాలి**

భీమారం మండలంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం కేంద్రం నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కేంద్రం నిర్మాణంతో ప్రాంత ప్రజలకు వేగవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొంటూ, పనుల నాణ్యతతో పాటు వేగాన్ని కూడా దృష్టిలో ఉంచి పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**సభ్యురాలి కుటుంబానికి భీమా చెక్కుల అందజేత**

స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణ భీమా, ప్రమాద భీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జరిగిన కార్యక్రమంలో చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రుణ భీమా క్రింద బ్యాంక్ రుణం తీసుకుని చెల్లిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మృతి చెందిన సభ్యురాలి రుణ బాకీ ప్రభుత్వ స్త్రీ నిధి ద్వారా క్లియర్ చేయబడుతుందని, గరిష్టంగా 2 లక్షల వరకు భారం మాఫీ చేయబడుతుందని వివరించారు. ప్రమాద భీమా క్రింద నామినీగా నమోదు చేసిన కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.మొదటి విడతలో బెల్లంపల్లి మండలంలోని రెండు కుటుంబాలకు చెక్కులు అందజేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, స్త్రీ నిధి ఆర్.ఎం. వెంకటరమణ, బెల్లంపల్లి మండల ఎ.పి.ఎం. శ్యామల పాల్గొన్నారు.







## 26న మినీ జాబ్ మేళా

**శెనార్తి మీడియా, మంచిర్యాల**

జిల్లాలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఈ నెల 26న ఉదయం 10.30 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియా-మంచిర్యాల శాఖలో 100 మహిళా కెరీర్ ఏజెంట్స్ (భీమా శక్తి) పోస్టులు, తెలంగాణ వ్యాప్తంగా ఎం.ఎన్.సి. బ్యాంక్ కంపెనీలో 60 రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టుల భర్తీ చేపట్టనున్నారు.మహిళా కెరీర్ ఏజెంట్ పోస్టులకు ఎస్.ఎస్.సి. పైన విద్యార్హత కలిగి, 18 సంవత్సరాల వయస్సు దాటిన అభ్యర్థులు అర్హులు. రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ విద్యార్హత కలిగి, 26 సంవత్సరాల వయస్సు లోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 9912832330, 8096857078, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రైతు భరోసా కార్యక్రమంలో పాలాభిషేకం

**శెనార్తి మీడియా, మంచిర్యాల**

కన్నాల రైతు వేదికలో మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమంలో మాట్లాడగా, స్థానికంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ.. గత తొమ్మిది రోజుల్లో రైతు భరోసా ద్వారా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు జమ చేయడం ప్రజా ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ రైతుల తరఫున సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వ అవకతవకలపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, మాజీ జెడ్పీటీసీ రామచందర్, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులందరూ భాగస్వామ్యం అవ్వాలి

**జిల్లా ఎస్పీ డా. జి జానకి షర్మిల**

**శెనార్తి మీడియా, బాసర**



యువత ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు.యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం బాసర ట్రిపుల్ ఐటీ లో నిర్వహించిన యాంటి డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల ఐపిఎస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై 300 మంది విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. విద్యార్థులతో SAY NO TO DRUGS అనే నినాదాలు చేయించారు.అనంతరం జిల్లా ఎస్పీ క్యాంపస్ ఆవరణలో కాసేపు పర్యటించి విద్యార్థుల బాగోగులు తెలుసు కొని,విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.అనంతరం క్యాంపస్ ఆవరణలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, వైస్ ఛాన్సులర్ గోవర్ధన్, మిగతా ప్రొఫెసర్స్ మరియు విద్యార్థులతో కలిసి మొక్కల్ని నాటారు.ఈ సందర్భంగా బాసర ట్రిపుల్ ఐటీ లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ, "విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమయమవుతుంది .ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది.ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి, మీరంతా చైతన్యవంతులై, మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అని హితవు పలికారు. నిర్మల్ జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజల చైతన్యం, విద్యార్థుల సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఎస్పీ గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, వైస్ ఛాన్సులర్ గోవర్ధన్,ముధోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, డిఎస్బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, బాసర ఎస్ఐ శ్రీనివాస్, ముధోల్ ఎస్ఐ పెర్సిస్,ఇతర పోలీసు సిబ్బంది, కాలేజీ ప్రొఫెసర్ లు డా విఠల్, నాగరాజు రాకేష్ రెడ్డి,విజయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఎసి సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే...!

**శెనార్తి మీడియా, ఉట్నూర్**

హైదరాబాదులోని గాంధీ భవనంలో జరిగిన టీపీసీసీ పీఏసి సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ గారి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారి చేతుల మీదుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి మరోసారి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.

## పాత్రికేయులపై అనుచిత వ్యాఖ్యలు

- కాంగ్రెస్ నాయకుడిపై చర్యల డిమాండ్



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

మందమర్రి పట్టణంలో పాత్రికేయులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పట్టణ నాయకుడు జె రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ నాయకుడు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు.పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని, పాత్రికేయుల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకుడి ఇష్టారీతిన వ్యవహారంపై రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ స్పందించి, ఆయన్ని కాంగ్రెస్ నుండి బహిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, సీనియర్ నాయకులు రాజశేఖర్, మద్ది శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ గా రమేష్..

**శెనార్తి మీడియా, మంచిర్యాల**



బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా తన్నీరు రమేష్ నియమితులయ్యారు. ఇక్కడ కమిషనర్ గా పనిచేస్తున్న శ్రీనివాస రావు హెచ్ డి ఎం ఎ కు బదిలయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో మేనేజర్ గా పనిచేస్తున్న రమేష్ ప్రమోషన్ పై బెల్లంపల్లి కమిషనర్ గా బదిల లయ్యారు. వీరి నియామకం, బదిలీ ఉత్తర్వులు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ నుంచి వెలువడ్డాయి.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల కు అండగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. మంగళవారం మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంబరాలు నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తొమ్మిది రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని రైతులకు 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం అభినందనీ యమన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నీలయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, మాజీ సర్పంచులు రాచకొండ కమల మనోహర్ రావు, గోదారి రాజేష్, నర్సింగోజు తిరుపతి, అసంపల్లి రాజయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు దుర్గం కుమార స్వామి, నాయకులు కొట్టే సంపత్, ఆకుల అంజి, రాములు, సుధాకర్, రైతులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం ఎస్సై రాజశేఖర్ రెడ్డి

**శెనార్తి మీడియా, శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో మాడల్ స్కూల్లో మంగళవారం మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని వి.సరిత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి హాజరయ్యారు.పాఠశాల విద్యార్థులు మాదకద్రవ్యాల పై వ్యాసరచన పోటీలు, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శేఖర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు డ్రగ్స్ వాడకంతో సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల పై అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు సరదాగా మొదలై వ్యసనంగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి, మండలానికి మంచి ఫలితాలతో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. యువత దేశానికి పట్టుకొమ్మలని, తమ ఆలోచన శక్తితో సమాజ అభివృద్ధికి,దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన 100 కు సమాచారం అందించడంతో వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలన్నారు.విద్యార్థులు,సామాన్య ప్రజలు పోలీసులకు సహాయ,సహకారాలు అందించాలన్నారు.కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని,సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్,రాజు,సతీష్ కుమార్,మహేందర్,కనక లక్ష్మీ ,నాగలక్ష్మి , జ్యోతి,మధుకర్ పాల్గొన్నారు.



## శాతవాహన'లో లా, ఇంజనీరింగ్ కళాశాలల ప్రారంభోత్సవంపై సంబరాలు

**ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన యూత్ కాంగ్రెస్**

**శెనార్తి మీడియా, కరీంనగర్:**

శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కళాశాల, హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాలలను ఈ ఏడాది నుంచే ప్రారంభిస్తున్న నేపథ్యంలో మంగళవారం కరీంనగర్ ఇందిరా చౌక్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచి, టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్ మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యారంగానికి కొత్త ఊపు నిస్తుందన్నారు. లా కళాశాలలో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులకు తలతా 60 సీట్లు, హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ, సిఎస్ఈ, ఈసిఇ, ఏఈ విభాగాల్లో మొత్తం 240 సీట్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ జిల్లాలో ఒక్క విద్యాసంస్థను కూడా స్థాపించలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దిరోజుల్లోనే విద్యకు ప్రాధాన్యం ఇస్తూ లా, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంజాల కృపాసాగర్, ఉప్పరి విశాల్, కిమ్ ఫహద్, అజీమ్, మాడుగుల ప్రవీణ్, అఖిలేష్ గౌడ్, కొయ్యేడి వేణు, ప్రశాంత్, మణికంట, పరశురాం, ఆకుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంపై ఆరోపణలు అవాస్తవం

**సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ. మోసీన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ అలీ**

**శెనార్తి మీడియా, కరీంనగర్:**

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ నేత సర్దార్ రవీందర్ సింగ్ చేసిన ఆరోపణలను సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ. మోసీన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బీజేపీకి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు రావాలని తాపత్రయపడుతూ, మంత్రి పై నిరాధార వ్యాఖ్యలు చేయడం దాని భాగమేనని విమర్శించారు. గత సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ, ఎంఐఎం కలిసి పోటీ చేసిన విషయాన్ని రవీందర్ సింగ్ మరిచిపోవద్దని తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు ఎంఐఎం మద్దతిచ్చిన నేపథ్యం ఉందని గుర్తుచేశారు. మున్సిపల్, రాజకీయ వ్యవహారాల్లో అనుభవం ఉన్న రవీందర్ సింగ్ మున్సిపల్ వార్డుల పునర్వ్యవస్థీకరణ బాధ్యతలు ఎలా నిర్వహించబడతాయో తెలియకపోవడం విడ్డూరమన్నారు. తాను మేయర్‌గా ఉన్న సమయంలో మంత్రి ఇంట్లో సమావేశమై డివిజన్ల హద్దులు అనుకూలంగా మార్చారని చెప్పాలనుకుంటున్నారా అని నిలదీశారు బీజేపీకి మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు వచ్చేలా చేయాలనే దుష్ట ప్రయోజనంతోనే రవీందర్ సింగ్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, కాంగ్రెస్–ఎంఐఎం మధ్య లోపాయికారి ఒప్పందం ఉందన్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతికి రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత పెరుగుతున్న సమయంలో, మళ్లీ బీజేపీ మద్దతుతో గెలవాలన్న ఆశతో చేసిన వ్యాఖ్యలే ఇవని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్ నేతలపై నమ్మకం వదిలి పెట్టారని, వారి రాజకీయ భవిష్యత్ ముగిసిన కథగా మిగిలిపోతుందని హెచ్చరించారు. ఇకపై ఇలాంటి అవాస్తవ ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు.

## అర్బన్ బ్యాంక్ పదవీకాలం పొడిగింపు

**కరీంనగర్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి**

**శెనార్తి మీడియా, కరీంనగర్:**



కరీంనగర్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కమిటీ పదవీకాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం జూన్ 23 తేదీతో G.O.Rt.No.285 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సోమవారం ఒక ప్రకటనలో స్పందించారు. కమిటీ పొడిగింపు నిర్ణయంలో సహకరించినందు కు రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖాధికారులు, కాంగ్రెస్ పార్టీ నా యకులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఆయన ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలిపారు. తద్వారా బ్యాంక్ పరిపాలన కొనసాగుతున్న విధంగా మరింత సమర్థవంతంగా సాగేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందన్నారు.

## ఏక్ పెడ్ మా కే నామ్" మహా యజ్ఞం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**శెనార్తి మీడియా, కరీంనగర్:** ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన "ఏక్ పెడ్ మా కే నామ్" (అమ్మ పేరుపైన ఒక చెట్టు) మహా యజ్ఞం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటికే 100 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని రామచంద్రపూర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఓవైపు తల్లికి గౌరవం కల్పిస్తూ, మరోవైపు ప్రకృతిని కాపాడేందుకు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా తల్లి లాంటి ప్రకృతిని రక్షించవచ్చని చెప్పారు. ఈ మహా యజ్ఞాన్ని అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రధాని మోడీ ప్రారంభించారని, రాష్ట్ర పార్టీ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. వర్షాలు సకాలంలో పడాలంటే ప్రకృతికి దగ్గరగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఈ సునీల్ రావు, ప్రోగ్రాం కన్వీనర్ దూలం కల్యాణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# డంప్ యార్డు సమస్య పరిష్కారానికి కార్యాచరణ

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**



కరీంనగర్ నగరంలో డంప్ యార్డు సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొం దిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన అధికారులతో కలిసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య పనులను పరిశీలించారు. డంప్ యార్డు ఏర్పాటుకు తగిన స్థలాల కోసం పరిశీలనలు చేశారు. పర్యటనలో భాగంగా జ్యోతిబా పూలే పార్క్‌ను సందర్శించిన కమిషనర్... పారిశుధ్యం, గ్రీనరీ, మొక్కల సం రక్షణపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా, ఆదర్శనగర్ ప్రాంతాల్లో పరిశీలన కొనసాగిస్తూ, పరిసరాల్లో చెత్త వేసిన మెడికల్ షాపు యాజమాన్యానికి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. డంప్ యార్డు స్థల అన్వేషణలో భాగంగా చింతకుంట, మల్కాపూర్ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్, అక్కడి స్థల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తిచేసి హద్దులను ఫిక్స్ చేయాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో డంప్ యార్డు ఏర్పాటుపై తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని పారిశుధ్య పనులపై సమీక్ష నిర్వహించిన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్... నగర పరిసరాల్లో ఎక్కడ చెత్త కనబడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా చెత్త కనిపిస్తే వెంటనే లిఫ్ట్ చేసి తరలించాలన్నారు. చెత్తను రోడ్డుపై వేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. ప్రతి స్వచ్ఛ్ ఆటో, ట్రాక్టర్లలో చెత్త వేరు చేసి తరలించాలన్నారు. డంప్ యార్డులకు చెత్త చేరే మొత్తాన్ని తగ్గించాలంటే సెగ్రిగేషన్ సమర్థవంతం గా అమలవుతుందన్నారు. ఈ దిశగా అధికారు లు, సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ప్యూటీ కమిషనర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

**ఎంక్రోచ్ మెంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

నగరంలో ఆక్రమణలు (ఎంక్రోచ్ మెంట్లు) తీవ్రమైన సమస్యగా మారాయని, వాటిని తక్షణమే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ అనుమతులు, ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులు, ఆక్రమణలు, కోర్టు వ్యవహారాలు, ఓపెన్ ప్లాట్లు, ప్రభుత్వ భూముల ఆక్రమణ అంశాలపై చర్చించారు. కోర్టు కేసుల విషయాల్లో అధికారుల నుంచి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హియరింగ్ వివరాలు, కలెక్టర్, కమిషనర్‌కు సంబంధిత కంటెంట్ వివరాలపై సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రతి రోజు వచ్చే ఫిర్యాదుల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని, వాటికి కంప్లెయింట్ నంబర్ కల్పించి ప్రత్యేకంగా రికార్డు చేయాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి రోజూ సమాచారం అప్‌డేట్ చేయాలని పేర్కొన్నారు. ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాలని, డీఆర్ఎఫ్ సిబ్బందితో సమన్వయం చేస్తూ ఎక్కడైతే ఆక్రమణలు ఉన్నా తక్షణమే తొలగించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని, టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని కోరారు. అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి, డాక్యుమెంట్లు కాల్ ఫర్ చేసి, షోకాజు నోటీసులు జారీ చేయాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో జారీ చేసిన షోకాజు నోటీసులపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని గుర్తుచేసి, వాటిపై కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవన అనుమతులపై పెండింగ్ లేకుండా ఫైలులు క్లియర్ చేయాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టు వ్యవహారాల్లో నిర్లక్ష్యం కూడదని, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచిం చారు. హియరింగ్ తేదీలకు ముందే ఇరు పక్షాలకు సమాచారం ఇవ్వాలని, అన్ని పెండింగ్ కేసులను మూడు రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫ్లెక్సీలను రోజువారీగా తొలగించేలా చూడాలని, వర్షాకాలం నేపథ్యంలో విపత్తు నిర్వహణ బృందా లను సిద్ధంగా ఉంచాలని కమిషనర్ సూచిం చారు. పూర్తి సామగ్రితో డిజాస్టర్ బృందా లు సిద్ధంగా ఉండాలని కోరారు. సమావేశంలో డీసీపీ బషిరొద్దిన్, ఏసీపీలు శ్రీధర్, వేణుమాధవ్, టీపీఎస్‌లు సంధ్య, రాజ్‌కుమార్, తేజశ్విని, టీపిబిఓలు ఖాదర్ మొహియుద్దీన్, సాయి చరణ్, సాయి కిరణ్, నవీ న్, నధియా, సూపరింటెండెంట్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో టీఎస్ రేస్ ప్రణాళికపై సమీక్షా సమావేశం

- **కొత్త స్వయం సహాయ సమూహాల ఏర్పాటు, బ్యాంకు అనుసంధానంపై చర్చ**

**శెనార్తి మీడియా, కరీంనగర్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "టీఎస్ రేస్" 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం కరీంనగర్ కళా భారతిలో గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రణాళిక సమీక్షా సమావేశం నిర్వహించాలరు. ఈ సమావేశానికి మెప్మా ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతినిధి, ప్రధాన బ్యాంకు మేనేజర్, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, జిల్లా సహకార బ్యాంకు జోనల్ అధికారులు, స్త్రీనిధి ప్రాంతీయ మేనేజర్, అలాగే పట్టణ మిషన్ కోఆర్డినేటర్లు, మున్సిపల్ కార్యనిర్వాహకులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు. సమావేశంలో కొత్త స్వయం సహాయ సమూహాల ఏర్పాటు, వీధి వ్యాపారుల గుర్తింపు, బ్యాంకుల్లో ఉన్న పూర్వవృద్ధి చెందని అప్పుల పరిస్థితి, సమాచారం పూర్తి కరణ, ఫీజు వసూలు, బ్యాంకు అనుసంధానం వంటి అంశాలపై చర్చ జరిగింది. ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ వేగంగా అమలు కావాలని అధికారులు సూచించినట్లు సమాచారం.

## ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సును విజయవంతం చేయాలి

**శెనార్తి మీడియా, కరీంనగర్:**



బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 25, 1975 అర్ధరాత్రి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ ప్రకటిం చిన విషయాన్ని గుర్తుచేశారు. అణచివేత, మౌన దోపిడీ, ఆత్మాభిమానం కుదించే చీకటి రోజులు ఆ కాలంలో దేశం ఎదుర్కొనిందన్నారు. అలాంటి పరిణామాలకు 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కరీంనగర్ ఈఎన్ గార్డెన్లో ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హాజర వనున్నారని వెల్లడించారు. పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి, వైద రామానుజం, దండు కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, వంగల పవన్, బండ రమణారెడ్డి, దూలం కళ్యాణ్, రాజు, శ్రీనివాస్, తణుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఠాణాను సందర్శించిన సీపీ

**శెనార్తి మీడియా, హుజురాబాద్:**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సోమవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్, రూరల్ సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికం గా సందర్శించారు. స్టేషన్ పనితీరు, రికార్డులు పరిశీలించి, అధికారులతో భద్రతా అంశాలపై సమీక్ష నిర్వహించాడు. పోలీసు సిబ్బందితో సంభాషించిన కమిషనర్, శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కమిషనర్‌తోపాటు హుజురాబాద్ ఏసీపీ మాధవి, టౌన్ ఇన్‌స్పెక్టర్ టి. కరుణాకర్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకట్ ఉన్నారు.

# పాస్‌పోర్టు సేవ అరుదైన గుర్తింపు

- **రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్‌కు అవార్డు**
- **ఉత్తమ సేవలకు గాను పోలీసులకు ప్రశంసలు**

**న్యూఢిల్లీ, జూన్ 24:**



రాజధాని దిల్లీలో జరుగుతున్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికా రుల సమావేశం-2025లో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి అరుదైన గుర్తింపు దక్కింది. 2024-25 మధ్య కాలానికి గానూ ' సంస్కరణలు, ప్రజా సేవపట్ల నిబద్ధత' విభాగంలో హైదరా బాద్ ఆర్పీవో (రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్) అవార్డు సాధించింది. ఈ అవార్డును మంగళవారం నిర్వహించిన 13వ పాస్‌పోర్టు సేవా దివస్ కార్యక్రమంలో విదేశాంగ శాఖ సహాయమంత్రి పవిత్ర ప్రదానం చేశారు. హైదరాబాద్ పాస్‌పోర్టు అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ ఈ అవార్డు అందుకున్నారు. అంతేకుండా పాస్‌ఫోర్టు వెరిఫికేషన్‌లో ఉత్తమ సేవలు అందించినం దుకుగానూ తెలంగాణ పోలీసు విభాగాన్ని కూడా సత్కరించారు. తెలంగాణ పోలీస్ తరపున ఇంటెలిజెన్స్ డీజీ బత్తుల శివధర్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను సమర్థవం తంగా నిర్వహించినందుకు గుర్తింపుగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులకు 'సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్'ను ప్రదానం చేసింది. జూలై 24, 2024న న్యూఢల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో ఈ ప్రశంసా పత్రాన్ని తెలంగాణ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి స్వీకరించారు. విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెంటా హాజరై గుర్తింపు పత్రాన్ని అందించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 8,06,684 పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణను తెలంగాణ పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ధృవీకరణలు పూర్తిగా నిర్ణీత వ్యవధి 15 రోజులలోపు పూర్తయ్యాయి. వాస్తవానికి, తెలంగాణలో పాస్‌పోర్ట్ ధృవీకరణలకు తీసుకున్న సగటు సమయం 7 రోజులకు కూడా తగ్గిందనే ప్రశంసనీయమైన ఘనతను సాధించారు. ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి, ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి, తెలంగాణ పోలీసులు స్వయంగా అభివృద్ధి చేసిన 'సత్యాపన్', 'వెరిఫాస్ట్' సాఫ్ట్‌వేర్‌లు కీలక పాత్ర పోషించాయి. ఫేస్ రికగ్నిషన్, డేటా మ్యాచింగ్ టెక్నాలజీలతో కూడిన ఈ సిస్టమ్‌లు సీసీటీఎన్ఎస్, పాత పాస్‌పోర్ట్ దరఖాస్తు డేటా, ఇతర డేటాబేస్‌లతో సరిపోల్చడం ద్వారా దరఖాస్తుదారులకు ఏమైనా నేరచరిత్ర ఉంటే త్వరగా గుర్తించగలుగుతున్నాయి. 2014 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు తెలంగాణ పోలీసు శాఖ ఈ విషయంలో ఉత్తమ ప్రదర్శన కలిగిన రాష్ట్రాల జాబితాలో స్థానం దక్కించుకోవడం గర్వకారణం. ఇది పబ్లిక్ సర్వీసు పట్ల పోలీసుశాఖ చూపిన నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ మేరకు, 2024-25లో తెలంగాణ పోలీసులకు లభించిన ఈ జాతీయ గుర్తింపుపై, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్ని యూనిట్ల అధికారులను, ప్రత్యేక బ్రాంచ్ అధికారులను, సంబంధిత సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. పౌరులకు వేగవంతమైన, పారదర్శకమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్రం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టి సారించింది.

